కథ

# మట్టి తరుగు

బి. లక్ష్మీనారాయణ



భౌతికంగా చూస్తే యింకా ఏం మిగులుందని.... పెచ్చులూడిన మట్టిదేహం యింకాసిని రాళ్ళూ.... మరిన్ని రప్పలూనూ.... కానీ.... యింతేనా....అంటే...

మరెన్నో సూక్ష్మదృష్టికి సైతం అందని అభిమానం, ఆత్మీయతా, అనురాగం, మాతృత్వపు వాడిలోని వెచ్చదనమూ.... వెరసీ యిప్పటి యీ శిధిలదేహమే కదా!

తరాల అంతరాల మధ్య విలువలకు తిలోదకాలిచ్చిన తరమనుకోవాలా లేక డబ్బు పొరలు కమ్మిన కళ్ళకు యీ బంధాలూ వగైరాలన్నీ కేవలం కాళ్ళకు బంధాలు గానే కనబడుతున్నాయా.... అలాని... యిప్పుడో.... యింకాస్సేపట్లోనో జరగబోయే దంతా.... తెలిసి కూడా.... నిర్లిప్తంగా వుండగల్గడం కూడా ఒక బంధమే.... కదా... అయినా...వాళ్ళుమాత్రం ఏం కావాలనుకున్నారు.... కేవలం..... నీ ఉనికిని చెరిపేసి... యీ భవ బంధాలనుండి విముక్తి కలిగిద్దామనుకొన్నారు. అంతే... సన్నగా తుప్పర్లుగా ప్రారంభమైనవాన కాస్సేపటికే చినుకులుగా మారి మరింతలోనే వర్షమై ప్రవాహమై.... చీకటి దట్టంగా... వర్షం తగ్గుతుందేమో అనుకునే లోపలే మరింత ఉధృతమవుతూ....

రాత్రంతా...

ఎక్కడో దూరంగా నానిన గోడలు కూలుతున్న శబ్దం

హాహాకారాలతో తపతప అడుగు లేసుకుంటూ.... జనం.... వర్షం... ఆకాశం చిల్లుపడిందేమో అనిపించేలా ఏకధారగా దేవతలు భూమికి జలాభిషేకం చేస్తున్నారనిపించేలా జలధారామృతం... మంత్రోచ్ఛటనల్లా ఉరుములు.. మరెక్కడో పిడుగుపడిన భయంకర శబ్దం...

వర్షం కురుస్తున్న చప్పుడు నీళ్ళు ప్రవహిస్తున్న చప్పుడు గోడలు, మట్టి పెళ్ళలుగా విరిగిపడుతున్న చప్పుడు.. ఆ రాత్రి కాళరాత్రి... అంతటి వర్షంలోనూ.... సన్నగా వినిపిస్తున్న ఏడుపుస్వరం... ఎక్కడో కాదు... ఆ చీకటిలో... నా ఒడిలోనే.. పొత్తిళ్ళలోని పసిపాప..ఆ చలిలో... ఎవరో... ఎవరిపాప(మో)... ఏమో!! గాలి ప్రచండంగా వీస్తోంది. చెట్లు కూలుతున్న శబ్దం... ప్రకృతి కన్నెర్ర

చేసినట్లు... జనజీవితం అతలా కుతలం చేస్తూ ఏకధాటిగా.... తెరపనేది లేకుండా ఎన్నాళ్ళు.... ఏమో... కాలం ఆగిపోయిందేమో... వర్షం మాత్రమే వాస్తవం ఆకలి మాత్రమే వాస్తవం. చావుమాత్రమే వాస్తవం. పిల్లల ఏడుపులూ... నిశ్శహాయతా, కన్నీళ్ళు సైతం మిగలని నిరాశమాత్రమే వాస్తవం. ...వాస్తవం. సర్వే చెట్లలోంచి గాలి వూళ లేస్తున్న శబ్దం భయంకరంగా... జన జంతు జాలమంతా ప్రవాహంలో పడి. దరి కానక అనంత తీరాలకు చేతనంగానో. అచేతనంగానో... అంతవర్షంలో... ఊరంతా నీరైనప్పుడు... నా ఒడిలోనే కదా సేద తీరింది. ఎన్ని జ్ఞాపకాలు.. మరెన్ని అనుభవాలు.. మా వూరికి స్కూలనేది లేనప్పుడు.... ఆ పంతులుగారు తనే.. మాస్టారై నాల్గక్షరం ముక్కలు నేర్పింది. నా ఒడిలోనే కదా....

ఎన్ని తరాలు... ఎన్నెన్ని తీరాలు... దాటితేనోగదా, యిప్పటి ఈ స్థితి. మహానుభావుడు రాజగోపాలరావు మా వూరిలో మొట్టమొదటి స్వాతంత్ర్య సమర యోధుడు...

ఆయనా... వాళ్ళ నాయనా... కూడా... నా సమక్షంలోనే కదా... చర్చలూ వాదాలూ... వివాదాలూ.. సంవాదాలూ అప్పట్లోనే గాంధీ గారిని చూడాలని చాలా అనిపించింది, నిజానికి మా వూరికి రావాల్సిందే... కానీ.... ఆఖరి క్షణంలో మారిన గాంధీగారి కార్యక్రమం ప్రకారం పై వూరికి వెళ్ళిపోవడం జరిగింది... వస్తే మాత్రం నేనేకదా.... ఆయనకు పీఠమవాల్సింది.

రాజగోపాలరావు పంతులుగారి పిల్లలూ, వారితో కలసి మిగతా వూళ్ళోని పిల్లలూ... స్కూలైపోయిన తర్వాత, ఎన్నెన్ని ఆటలు, పాటలు పద్యాలు... గాంధీగారి మీద పాటలు... నాటికలు.. అన్నింటికీ నేనేకదా సజీవ సాక్ష్యం..యిప్పటికీనూ..

ఆ స్వాతంత్ర్య సమరంలో పంతులుగారిని జైలుకు తీసికెళ్ళినప్పుడు ఊరంతా రేయిపగలు ఆ ముంగిట్లోనే కదా పడిగాపులు కాచిందీ... అప్పుడు మరి.... పంతులు గారిని జైలు నించి తీసుకు వస్తున్నప్పుడు మాత్రం.. జనం... తిరునాళ్ళలా ఎంత సంరంభం ఎంత ఆనందం... దారి పొడవునా... పాటలు... పద్యాలు... ఆటలు... యింటికి వచ్చిన వెంటనే నేనేకదా... మార్గాయాసం తీర్చి... సేద తీరేలా చేసింది.

కాలం గడిచే కొద్దీ వూరు దగ్గర మరిన్ని చిన్న గ్రామాలు కలిపి టౌనుగా మరడం... దాంతో పాటే కొత్త మొహాలూ... కొత్త కొత్త అలవాట్లూ.. పంతులు గారి సంతానం...

ఆనందం.. అదే ఆనందరావు బాబు మాత్రం నన్నెంత ఆదరంగా చూసుకొన్నాడనీ... ఆయన గారి యిద్దరు కొడుకులు రాజారావు.. గోపాలరావు ఎదిగిన వీరి హయాంలో నాకొచ్చాయి తిప్పలు ... పలు అంతస్తుల సముదాయాన్ని నిర్మించడానికి నిర్ణయించుకున్నారు.

ఆనందం బాబు కానీ, వారినాయన పంతులుగానీ యీమార్పుని ఆమోదించేవారేనా... అంటే ఏమో అనే చెప్పాలి... లేదా కాలమహిమంటూ నిట్టూర్చాలి..

ఈ చుట్టు ప్రక్కల గ్రామాల్లోకెల్లా నేనేనట దిష్టిపిడతలా వున్నానట.. ఎంత అవమానకరం... గోపాల రావంటున్నాడు... రాజారావు బాబుతోటి... విచిత్రంగా..... వాళ్ళు మాట్లాడుకొంటున్నది, నా ముందరే వేరెవ్వరు చెప్పినా నమ్మలేనేమో కానీ యిప్పటి కిప్పుడు కాళ్ళకిందకు నీళ్ళు తెచ్చే సత్వర ముమ్మర కార్యక్రమం చేపడుతున్నారు ఈ సోదర ద్వయం.

ఈ అపూర్వ సోదరులిద్దరికీ ఈ ఆలోచన రావడానికి

**బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్**

2 డిశంబర్ 1965న బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ రూపొందించబడింది. 1965లో ఈ పారా మిలటరీ దళాన్ని ఏర్పాటు చేశారు. దేశానికున్న అంతర్జాతీయ సరిహద్దులను కాపాడటం అత్యవసర మైనప్పుడు సైన్యానికి సహకరించడం ఈ దళం ప్రాధాన కర్తవ్యాలు.

కారణం చుట్టు పక్కల జరిపిన తవ్వకాల్లో బయటపడ్డ బౌద్ధమత చైత్యాలూ ఆకాలం నాటి నాణేలూ... అవశేషాలతో అవకాశాలేవో కనిపిస్త న్నట్లున్నాయి అనుకుంటా... ఏదైతేనేం... నా ఉనిక్కి యింక గతంతప్ప వర్తమానం లేదం టూంది... కాలం తెల్లవారు తూనే... లారీల్లో మనుషులు రావడం... మరెన్నో మరెన్నో 'మారణా యుధాలతో రణ గొణధ్వనితో వాతావరణం లో వేడి సూర్యుడికంటే ముందే అలుముకుంది...

**మర్రిచెన్నారెడ్డి**

13జనవరి1919న రంగారెడ్డిజిల్లా మంగళారం గ్రామంలో చెన్నారెడ్డి జన్మించారు. విజయవాడ నుంచి "హైదరాబాదు" అనే పత్రికను నడిపారు. 1967లో కేంద్ర ఉక్కుశాఖా మంత్రిగా, 1974 - 77మధ్య ఉత్తర ప్రదేశ్ గవర్నర్‌గా, 1978, 89లోరాష్ట్ర ముఖ్య మంత్రిగా వున్నారు. ఈయన ముఖ్య మంత్రాగా ఉన్నప్పుడు "ఊరూరికీ బస్సు, సెట్‌విన్" లాంటి పథకాలను ప్రవేశపెట్టారు. ఈయన 2 డిశంబర్ 1996న మరణించారు.

మరి కాస్సేపటికి సోదర ద్వయంతో పాటు మరి కొంతమంది ఆఖరిచూపు కోసమనుకుంటా... లేదా.. భవిష్యత్ ప్రణాళికను క్రమంగా అమలు పరచడంలో గల రీలును అంచనా కోసమనుకోవచ్చుకూడా...

ఒక్కొక్క దూలం విరిగి పడుతున్నప్పుడల్లా మట్టి పెళ్ళలుగా రాలిపడుతున్నప్పుడల్లా... చితిమంటల చిటపట చప్పుడు... వాతావరణంలో ఒక్కసారిగా చావు వాసన.

దూరంగా ఉన్నమబ్బులు ఆత్రంగా ఎవరో తరుముకొస్తున్నట్లు వడివడిగా వచ్చి కూడుతున్నాయి.

గాలిలో స్వేదం, మట్టి కలగలసిన వింత వాసన....

అయిపోయింది.. బంధాలన్నీ..... 'అణు' బంధాలవుతున్నప్పుడు... గతానికిమౌన సాక్ష్యాలుగా వున్న మనుగడసైతం యిలా కోల్పోవడం అత్యంత బాధాకరమే...

ఎవరది.... దూరంగా.. ..అక్కడ ఒంటరిగా...నిలుచున్న దెవరని... నిలువునా కూలుతున్న నన్ను తదేకంగా పరికిస్తున్నదెవరని.. యింతలో... ఒక్కుమ్మడిగా వర్షం.. అంతే ఏకధారగా వర్షం... మరొక్క పదినిముషాలు ఈ వర్షంఆగితే పని అయిపోయేదంటున్నాడు గోపాలరావు... ...కానీయండి... కానీయండంటున్నాడు రాజారావు..

కానీ నాదృష్టంతా... అక్కడ దూరంగా ఆ వర్షంలో అలా ఏకశిలలా నిలుచున్నతని మీద...

నేనేకాలగర్భంలో కలసి పోతున్న తరుణంలో... అకాల వర్షపు పలకరింతపులకరింత.... జ్ఞాపకాల తుట్టే కదపనేకూడదు... తేనె టీగల్లా వర్షపు చినుకులు ఎడాపెడా....గాలి తాకిడికి తీవ్ర వత్తిడితో నాయీశిథిల శరీరమంతా కనపడని వర్షపు చినుకుల కాట్లు..యిది అని తెలియవరచలేని భావాల పరంపర అది.. ఏవో.. ఏవో...కానీ.. ఆవర్షంలో... యిప్పటికీ...అలా శిలలా తడుస్తూ నిలబడున్నతన్ని పిలవాలి.. రా...రా..కన్నా... ఎవరమ్మా....నీవు....అని ఆరా తియ్యాలి..

అబ్బా...గుండెల్లో... దిగినగునపం కుళ్ళగిస్తూ... పెళ్ళగిస్తూ... అమ్మా! ఆ! యిపుడు గుర్తొస్తోంది.. అతను...అతను..అబ్బా....చందూ.. రా...రా... కన్నా...చందూ...యిక్కడే...రాకన్నా... నిన్ను కన్నమ్మ ఎవరోకానీ పొత్తిళ్ళలో వున్న నిన్ను నా వొడిలోనే కదా పెరిగావు...నిజంరాకన్నా.... ఆనాడు కూడా...యిలాగే వర్షం.... నువుబలపం పుచ్చుకుని అక్షరాలు దిద్దిందీ...నువ్వాడుకున్నదీ... యిక్కడేరా కన్నా... చూడరాబాబూ.... నువ్వనాథకాదు అని చెప్పిన పంతులుగారి మనవలురావీళ్ళు... అప్పుడు కూడా... యిలాగే వర్షం.. నిన్ను మొదటిగా 'చందూ' అని పిలిచిన పంతులు నాయన లేరురా కన్నా... నీకూ....నాకూ.... యీ వర్షానికీ... ఎంత దగ్గర సంబంధమో కదరా... కన్నా.. రా...రా.. అబ్బా... మరో గునపంపోటు... అబ్బా...

అక్కడే..చందూ... శిలలా... బుగ్గలపైనుంచి జారుతున్నకన్నీరు వర్షపునీటిలో కలిసి...వర్షమంతా ఉప్పుగా..వర్షపునీరంతాఉప్పుప్పుగా..ఉప్పటి వర్షం..★

కార్యాన్సర్‌కి స్వాగతం
అందంగా, ఆరోగ్యంగా ఉండాలి